గ్రామీణులకు 'దూరవిద్య' దూరమవ్వనుందా..?

యూజీసీ నూతన సంస్కరణలు

యూజీసీ : డెబ్ ద్వారా ప్రవేశాల్లో సమూల మార్పులు

నవతెలంగాణ-ఓయూ

యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) శాఖ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ బ్యూరో (డీఈబీ) ప్రవేశ ప్రక్రియలో సమూల మార్పులు తీసుకొచ్చింది. దీనికి సంబంధించి 2024 -2025 అకాడమిక్‌కు కొత్త మార్గదర్శకాలు విడుదల చేసిన విషయం తెలిసిందే. వీటి ప్రకారం దేశంలోని అన్ని దూర విద్యాకేంద్రాలు, ఓపెన్ యూనివర్సిటీ ద్వారా జరిగే ప్రవేశ ప్రక్రియ, ప్రవేశ విధానంలో సమూలంగా మార్పులు చేర్పులు తీసుకొచ్చారు. ఈ నూతన మార్గదర్శకాల ప్రకారం దూరవిద్యను అభ్యసించే ప్రతి విద్యార్థి ముందుగా ఒక "ఏబీసీ - ఐడి"(అకాడమిక్ బ్యాంక్ ఆఫ్ క్రెడిట్ ఐడెంటిఫికేషన్)ను క్రియేట్ చేసుకోవాలి. ఆధార్ నెంబర్, రిజిస్టర్ మొబైల్ నెంబర్‌ను ఉపయోగించి ఈ ఐడీని క్రియేట్ చేయాలి. తర్వాత ఈ ఏబీసీ-ఐడీ నెంబర్‌ను ఉపయోగించి యూజీసీ డెబ్ ఐడీని క్రియేట్ చేసుకోవాలి. దీని తర్వాత మాత్రమే సంబంధిత విద్యార్థికి ఏ దూర విద్యా కేంద్రంలో లేదా సార్వత్రిక విశ్వవిద్యాలయంలో ఏ కోర్సు అందుబాటులో ఉంది, అదేవిధంగా ఏ కోర్సుకు అనుమతి ఉంది అనే విషయాలు ఒక అడ్మిషన్ పోర్టల్ ద్వారా తెలుస్తాయి. అప్పుడు సంబంధిత విద్యార్థి తనకు ఇష్టమైన కోర్స్‌ను ఇష్టమైన దూరవిద్య సంస్థ ద్వారా అభ్యసించొచ్చు.

నకిలీ విద్యా సంస్థలకు అడ్డుకట్ట కోసమేనా ?

యూజీసీ చైర్మెన్ ప్రకటన ప్రకారం.. ఈ నూతన మార్గదర్శకాలు నకిలీ విద్యాసంస్థలు, నకిలీ కోర్సులు లాంటి వాటిని అధిగమించడానికి ఉపయోగపడతాయి. కానీ ఈ ప్రక్రియలో విద్యార్థికి, దూరవిద్యా కేంద్రానికి ఉండాల్సిన ప్రత్యక్ష సంబంధం ఈ రెండు స్టెప్పుల తర్వాత మాత్రమే ఏర్పాటు అవుతుంది. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు, ఇంటర్నెట్ సరిగ్గా ఉపయోగించుకోలేని విద్యార్థులు దూరవిద్య అభ్యసించడానికి ఈ విధానం ద్వారా ఇబ్బంది కలుగుతుంది. తమ సంస్థల్లో ప్రవేశాలు చేసుకునే స్వయం ప్రతిపత్తి దూరవిద్యా కేంద్రాలకు, సార్వత్రిక విశ్వవిద్యాలయాలకు దూరమయ్యే పరిస్థితి కనిపిస్తోంది. ఇప్పటికే ఈ ప్రవేశ ప్రక్రియకు తేదీలను నిర్దేశించడం ద్వారా ఈ స్వయం ప్రతిపత్తిని యూజీసీ వారు చాలావరకు హరించి వేశారన్న ఆరోపణలు వస్తున్నాయి. ఇప్పుడు ప్రవేశ విధానాన్ని మార్చడం ద్వారా ఈ స్వయం ప్రతిపత్తికి ఇంకొంత విఘాతం కలిగే అవకాశం ఉందని పలువురు అంటున్నారు.

స్వయం ప్రతిపత్తిని హరించడమేనా ?

నకిలీ దూరవిద్య సంస్థల ఏరివేతకా ? సంప్రదింపులు లేకుండా అమలులో తొందరేలా ?

విద్య అన్నది రాజ్యాంగంలోని 7వ షెడ్యూల్లో ఒక ఉమ్మడి జాబితాలో పేర్కొన్న అంశం. ఇది 1976 నుంచి ఉన్న పరిస్థితి. అప్పుడు రాష్ట్రాలకు కూడా సరైన స్వయం ప్రతిపత్తి, స్వయం నిర్ణయాధికారం ఇవ్వాల్సిన అవసరం ఉంటుంది. కానీ నీట్ పరీక్ష, నేషనల్ ఎడ్యుకేషన్ టెస్టింగ్ లాంటి చర్యల ద్వారా ఇప్పటికే రాష్ట్రాల అధికారాలను కేంద్రం హరించింది. ఇప్పుడు ఈ లిస్టులో దూరవిద్య కూడా చేరింది. అందువల్ల యూజీసీ ఇలాంటి ప్రధాన నిర్ణయాలు తీసుకునే ముందు సంబంధిత రాష్ట్రాలను, విశ్వవిద్యాలయాలను, దూరవిద్య కేంద్రాలను సంప్రదించి ఉంటే బాగుండేదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

ఇప్పుడే నిర్ణయం.. అమల్లో తొందరెందుకు

ఈ విద్యా సంవత్సరం పాత ప్రక్రియ ద్వారానే ప్రవేశాలు చేసుకునే వెసులుబాటును కల్పిస్తే అందరికీ ఉపయోగకరంగా ఉంటుందని విద్యావేత్తలు సూచిస్తున్నారు. కావాల్సిన మార్పులు చేర్పులను, రానున్న విద్యా సంవత్సరం నుంచి సంప్రదింపుల ప్రక్రియ ద్వారా చేస్తే విద్యార్థులకు, సంస్థలకు లాభదాయకంగా ఉంటుందని మేధావులు, విద్యార్థులు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. దీనికి ఆయా దూరవిద్య సంస్థల్లో పనిచేసే ఉద్యోగులకు, సిబ్బందికి నూతన డెబ్ విధానంపై శిక్షణ ఇవ్వడంతో పాటుగా అవగాహన కల్పించాల్సి ఉంటుందని సంస్థల ప్రతినిధులు సూచనలు చేస్తున్నారు.

బీసీ, ఈబీసీ, కళ్యాణ లక్ష్మి పథకం కోసం రూ. 1225.43 కోట్లు విడుదల

- మంత్రి పొన్నం ప్రభాకర్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

బీసీ, ఈబీసీ, కళ్యాణ లక్ష్మి పథకానికి రాష్ట్ర ప్రభుత్వం తాజాగా రూ.1225.43 కోట్లు విడుదల చేసినట్టు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్న ప్రభాకర్ తెలిపారు. 2024-25 బడ్జెట్‌లో కళ్యాణలక్ష్మి పథకానికి రూ.2175.00 కోట్లు కేటాయించిన విషయాన్ని గుర్తు చేశారు. పెండింగ్ దరఖాస్తులతో పాటు తాజాగా దరఖాస్తు చేసుకున్న వారికి ప్రభుత్వం నిధులు విడుదల చేసిందని తెలిపారు. కళ్యాణలక్ష్మి కోసం మొత్తం 65,026 మంది దరఖాస్తులు చేసుకోగా ఈ ఏడాది ఏప్రిల్ నుంచి ఇప్పటి వరకు 33,558 అర్జీలు వచ్చాయని తెలిపారు. గత ఆర్థిక సంవత్సరం 31 మార్చ్ 2024 వరకు 31,468 అప్లికేషన్లు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఎమ్మార్వోల వద్ద 28,225, ఆర్డీవోల వద్ద 12,555 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. 208 అర్జీలు వివిధ కారణాలతో రిజెక్ట్ అయ్యాయన్నారు. పెండింగ్ దరఖాస్తులు పోగా మిగిలిన 24,038 దరఖాస్తులకు నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు. మొదటి దశలో విడుదలయిన రూ.1225.43 కోట్లలో మొత్తం దరఖాస్తులు కోసం రూ .649 .86 కోట్లు డిమాండ్ ఉండగా మంజూరైన దరఖాస్తుల కోసం రూ 240. 73 కోట్లు ఖర్చు చేశారని పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాలకు వారి ఆడ బిడ్డల పెళ్లిళ్ల సహాయం కోసం కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా ప్రభుత్వం రూ.1,00,116 సహాయం చేస్తోందని తెలిపారు. ఆర్థిక ఇబ్బందుల్లో కూడా ప్రభుత్వం రూ.1225.43 కోట్లు మంజూరు చేయడం పట్ల పొన్నం హర్షం వ్యక్తం చేశారు. నిధులు విడుదల చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు ధన్యవాదాలు తెలిపారు.

ఢిల్లీలో రేవంత్, భట్టి

- రాజీవ్‌గాంధీ విగ్రహావిష్కరణ, కృతజ్ఞత సభపై చర్చ

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రాజీవ్‌గాంధీ విగ్రహావిష్కరణ, వరంగల్‌లో రైతు కృతజ్ఞత సభకు అధిష్టానం పెద్దలను ఆహ్వానించేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఢిల్లీకి వెళ్లారు. వారితోపాటు మంత్రులు శ్రీధర్‌బాబు, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ కూడా హస్తినకు బయలుదేరారు. శుక్రవారం ఢిల్లీలోని ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే, సోనియాగాంధీ, రాహుల్‌గాంధీతో సమావేశం కాను న్నారు. సమావేశంలో పీసీసీ అధ్యక్షుడి ఎంపిక, మంత్రివర్గ విస్తరణ, నామినేటెడ్ పదవుల భర్తీ తదితర అంశాలపై జరగనున్నట్టు తెలిసింది. ఆ తర్వాత రాజీవ్‌గాంధీ విగ్రహావిష్కరణకు సోనియా, రాహుల్, ప్రియాంకలను ఆహ్వానిస్తారు. రూ.2లక్షల రుణమాఫీ చేసిన సందర్భంగా వరంగల్‌లో నిర్వహించ తలపెట్టిన కృతజ్ఞత సభకు రాహుల్‌గాంధీని ఆహ్వానించనున్నారు.

అదానీతో ఢిల్లీలో కుస్తీ.. తెలంగాణలో దోస్తీ : కేటీఆర్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

అదానీతో ఢిల్లీలో కుస్తీ, తెలంగాణలో దోస్తీ అన్నట్టు కాంగ్రెస్ తీరు ఉందనీ, ఆ పార్టీ వైఖరిని చూస్తే ద్వంద్వ నీతి కూడా ఆత్మహత్య చేసుకుంటుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. గురువారం ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. అదానీకి వ్యతిరేకంగా రేవంత్‌రెడ్డి బృందం నిరసన తెలపటం అతిపెద్ద జోక్ అని పేర్కొన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం అదానీ కంపెనీలతో ఒప్పందాలు చేసుకున్నారని గుర్తుచేశారు. ఇప్పుడు అదే అదానీకి వ్యతిరేకంగా ఆందోళనలు చేయడం విడ్డూరంగా ఉందని తెలిపారు. అదానీకి సంస్థలకు ప్రోత్సహాకాలు ఇచ్చి ఇప్పుడు అదే అదానీ మోసగాడని ఆరోపిస్తున్నారంటే కాంగ్రెస్‌ను ఏమనాలని ప్రశ్నించారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా — అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ. 4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఎపి - 520001. E-mail: arb.vijayawada@unionbankofindia.bank

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)

(RULE 6 (2) / RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీత (లు) /కో అప్లికెంట్ (లు) /తనఖాదారు (లు) /హామీదారు (లు) /సహ అప్లిగెంట్ (లు) : 1) మెస్సర్స్ సాయి బోన్‌వోయేజ్ ట్రావెల్స్, తరపున మేనేజింగ్ పార్టనర్ : **కంచర్ల రవి చంద్ర ఆంజనేయవర ప్రసాద్,** తండ్రి : కంచర్ల బోస్, డి.నెం. 5-87-104, లక్ష్మిపురం, మెయిన్ రోడ్డు, విజయ ఐ హాస్పిటల్ ప్రక్కన, గుంటూరు - 522007. **పార్టనర్స్ : 2) శ్రీ కంచర్ల రవిచంద్ర ఆంజనేయ వర ప్రసాద్,** డి.నెం. 3-20-40/7, పాత పట్టాభిపురం, పాత ఆర్‌టిఓ ఆఫీస్ దగ్గర, గుంటూరు - 522006. **3) శ్రీ అర్తిమల్ల రామ చంద్ర ప్రభు,** తండ్రి : అప్పారావు, ఫ్లాట్ నెం. 502, యం.ఎన్.పి. రెసిడెన్సీ, జెకెసి కాలేజీ రోడ్డు, గుంటూరు - 522006. **లేటు కంచర్ల బోస్ గారి తరపున చట్టపరమైన వారసులు 4) శ్రీ కంచర్ల రవిచంద్ర ఆంజనేయ వర ప్రసాద్ (కుమారుడు),** డి.నెం. 3-20-40/7, పాత పట్టాభిపురం, పాత ఆర్‌టిఓ ఆఫీస్ దగ్గర, గుంటూరు - 522006. **5) శ్రీమతి కంచర్ల సావిత్రి (భార్య),** డి.నెం. 3-20- 40/7, పాత పట్టాభిపురం, పాత ఆర్‌టిఓ ఆఫీస్ దగ్గర, గుంటూరు - 522006. **6) శ్రీ కంచర్ల వెంకటేశ్వరరావు - ఎన్ఆర్ఐ (పి.ఓ.ఎ. టు కె. బోస్) (కుమారుడు),** డి.నెం. 3-20-40/7, పాత పట్టాభిపురం, పాత ఆర్‌టిఓ ఆఫీస్ దగ్గర, గుంటూరు - 522006. **7) శ్రీమతి కంచర్ల నాగరాజు శ్రీ (కుమార్తె)** డి.నెం. 3-20-40/7, పాత పట్టాభిపురం, పాత ఆర్‌టిఓ ఆఫీస్ దగ్గర, గుంటూరు - 522006. **హామీదారులు : 1) శ్రీ కంచర్ల వెంకటేశ్వరరావు,** డి.నెం. 3-20-40/7, పాత పట్టాభిపురం, పాత ఆర్‌టిఓ ఆఫీస్ దగ్గర, గుంటూరు - 522006. **2) శ్రీమతి కంచర్ల సావిత్రి,** భర్త : బోస్, డి.నెం. 3-20-40/7, పాత పట్టాభిపురం, పాత ఆర్‌టిఓ ఆఫీస్ దగ్గర, గుంటూరు - 522006. **3) శ్రీమతి వాసిరెడ్డి మల్లేశ్వరి,** భర్త : లేటు వెంకటేశ్వరరావు, 3-14-3/1, మెయిన్ రోడ్డు, పాత పట్టాభిపురం, గుంటూరు - 522006. **4) శ్రీమతి బేతంచర్ల సాయి హరిత,** తండ్రి : పురుషోత్తమ నాయుడు, డి.నెం. 7-321, గాంధీ పేట, చిలకలూరిపేట, గుంటూరు జిల్లా - 522616. **5) శ్రీ మదమంచి వీర రాఘవయ్య,** తండ్రి : తిరుపతయ్య, డి.నెం. 4-13-32/ఎ, నాయుడు పేట, కొరిటిపాడు, గుంటూరు - 522004. **6) శ్రీమతి ఎ. లక్ష్మి నరసమ్మ,** భర్త : ఎ. నాగభూషణాచారి, హెచ్.నెం. 1-4-72, మార్కండేయ మొహల్లా, జహీరాబాద్ టౌన్ & మండలం, మెదక్ జిల్లా, తెలంగాణ - 546879. **7) శ్రీ మదమంచి ఏడుకొండలు,** తండ్రి : లేటు తిరుపతయ్య, ఫ్లాట్ నెం. 202, ప్లాట్ నెం. 99, గణేష్ రెసిడెన్సీ, రాజీవ్ నగర్, అమీర్‌పేట, హైదరాబాద్ - 500018.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎ.ఆర్.బి. బ్రాంచి వారికి మెస్సర్స్ సాయి బోన్‌వోయేజ్ ట్రావెల్స్ వారి బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను / బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 01-10-2019** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది. 28-01-2020, 29-01-2020 మరియు 30-01-2020న** అధీకృత అధికారి లాంఛనాత్మకంగా స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎ.ఆర్.బి. బ్రాంచి కు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది.

విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయ బడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది. కాబట్టి, ఆస్తులను ప్రైవేటు అమ్మకం ద్వారా కూడా విక్రయించవచ్చును. లేదా వ్యక్తుల నుండి కొటేషన్లు కూడా పొందవచ్చును. బ్యాంక్ ఆమోదయోగ్యమైన మరియు కొనుగోలుదారుని ఉద్దేశించిన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు.

విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి పక్రియ కొనసాగిస్తుంది.

ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 01-10-2019** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించిగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు.

షెడ్యూల్ ఆస్తుల వివరాలు

తనఖా పెట్టబడిన స్థిరాస్తుల వివరాలు క్రింద వివరించబడ్డాయి :

ఆస్తి నెం. 1 : గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్ డిస్ట్రిక్ట్, గుంటూరు మున్సిపల్ కార్పోరేషన్ ఏరియా, డి.నెం. 59/బి, వార్డు నెం. 18, బ్లాక్ నెం. 11, టి.ఎస్.నెం. 1007, రెవిన్యూ వార్డు నెం. 4, డోర్ నెం. 3-20-40, కొత్త డోర్ నెం. 11-11, పాత అసిస్ట్ నెం. 2500, కొత్త అసిస్ట్ నెం. 1021009909, 1/5వ లైన్, పట్టాభిపురం, రవీంద్రనగర్, గుంటూరు. **హద్దులు : ఉత్తరం :** పొన్నగంటి బాబూరావు గారి ఆస్తి - 45 అ॥, **దక్షిణం :** డా॥ రఘునాథ్ గారి ఆస్తి - 45 అ॥, **తూర్పు :** 18 అ॥ వెడల్పు మున్సిపల్ రోడ్డు - 41 అ॥, **పడమర :** సాయి అర్ట్ టవర్స్ ఆస్తి - 40 అ॥, పై సరిహద్దుల మధ్య 202.50 చ॥గ॥ల విస్తీర్ణంలోని స్థలము అందలి ఆర్‌సిసి డాబా ఇల్లు. (రోడ్డు వెడల్పులో కొంత వదలగా మొత్తం నికరం 175.16 చ॥గ॥ మాత్రమే)

ఆస్తి నెం. 2 : గుంటూరు జిల్లా, నర్సరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, చిలకలూరిపేట సబ్ డిస్ట్రిక్ట్, మున్సిపాలిటీ - బ్లాక్ నెం. 5, సర్వే నెం. 186/1, చిలకలూరిపేట మున్సిపల్ సమీప డోర్ నెం. 1-152 వద్ద 331.66 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఖాళీ భూమి. **హద్దులు : తూర్పు :** 30 అ॥ రోడ్డు, **దక్షిణం :** చెల్లి మాణిక్యాలరావు మరియు ఇతరుల కి చెందిన స్థలము, **పడమర :** తడికమళ్ళ కుసుమకుమారి మరియు ఇతరులకి చెందిన స్థలము, **ఉత్తరం :** బేతంచెర్ల సాయి హరిత గారి స్థలము. పై సరిహద్దుల మధ్య గల 331.66 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఖాళీ స్థలము మాత్రమే.

ఐటమ్ నెం. 2 : గుంటూరు జిల్లా, నర్సరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, చిలకలూరిపేట సబ్ డిస్ట్రిక్ట్, మున్సిపాలిటీ - బ్లాక్ నెం. 1, సర్వే నెం. 186/1, చిలకలూరిపేట మున్సిపల్ సమీప డోర్ నెం. 1-152 వద్ద 330.00 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఖాళీ భూమి. **హద్దులు : తూర్పు :** 30 అ॥ రోడ్డు, **దక్షిణం :** బేతంచెర్ల సాయి హరిత గారి స్థలము, **పడమర :** తడికమళ్ళ కుసుమకుమారి మరియు ఇతరులకి చెందిన స్థలము, **ఉత్తరం :** ఇంటూరి వెంకటేశ్వర్లు గారికి చెందిన స్థలము.

ఐటమ్ నెం. 3 : గుంటూరు జిల్లా, నర్సరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, చిలకలూరిపేట సబ్ డిస్ట్రిక్ట్, మున్సిపాలిటీ - బ్లాక్ నెం. 1, సర్వే నెం. 186/1, చిలకలూరిపేట మున్సిపల్ సమీప డోర్ నెం. 1-152 వద్ద 330.00 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఖాళీ భూమి. **హద్దులు : తూర్పు :** 30 అ॥ రోడ్డు, **పడమర :** తడికమళ్ళ కుసుమకుమారి గారికి చెందిన స్థలము, **ఉత్తరం :** బేతంచెర్ల సాయి హరిత గారికి చెందిన స్థలము. **దక్షిణం :** బేతంచెర్ల సాయి హరిత గారికి చెందిన స్థలము. పై సరిహద్దుల మధ్య 991.66 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఖాళీ స్థలము మాత్రమే.

ఆస్తి నెం. 4 : తూర్పు గోదావరి జిల్లా, రాజమండ్రి ఆర్.ఓ., రాజమండ్రి రూరల్, రామ్‌దాస్‌పేట పంచాయితీ, రాజమండ్రి మున్సిపాలిటీ, ప్రస్తుత రాజమండ్రి మున్సిపల్ కార్పోరేషన్, ఆర్.ఎస్.నెం. 91/1, ఎదుటి నెం. 60-8-1/2, వెంకటేశ్వరస్వామి గుడి దగ్గర, కోకోకోలా డిపో ప్రక్కన, రామ్‌దాస్ పేట, పి & టి కాలనీ, రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పోరేషన్. **హద్దులు : ఉత్తరం :** 30 అ॥ వెడల్పు గల రోడ్డు - 122.6 అ॥, **దక్షిణం :** బొమ్మనబోయిన రాజేశ్వరి, యం. జగన్నాధరెడ్డి మరియు ఇతరులకు చెందిన ఆస్తి - 128 అ॥, **తూర్పు :** బొమ్మనబోయిన సుబ్బారావు గారి ఆస్తి - 77.9 అ॥, **పడమర :** విక్రేతలకు చెందిన మిగిలిన ఆస్తికి చెందిన డాక్యుమెంట్ నెం. 1643/1996 ప్రకారం - 77.7అ॥. పై సరిహద్దుల మధ్య 1036.94 చ॥గ॥ల (డిడ్ ప్రకారం 1081 చ॥గ॥లు) విస్తీర్ణంలోని ఖాళీ స్థలము మాత్రమే

ఆస్తి నెం. 5 : తెలంగాణ, మెదక్ జిల్లా, జహీరాబాద్ మున్సిపాలిటీ, జహీరాబాద్ టౌన్ & మండలం, రాచన్నపేట వీధి, శివాజీ విగ్రహం ఎదుట, రోడ్ నెం. 2, జహీరాబాద్ సర్వే నెం. 209/ఎ, ఫ్లాట్ నెం. 2, హౌస్ నెం. 2-5-229 వద్ద 4779.50 చ॥గ॥ల విస్తీర్ణంలోని నివాస భూమి మరియు అందలి బిల్డింగ్. **హద్దులు : ఉత్తరం :** సర్వే నెం. 211, **దక్షిణం :** మొహబూబ్ ఆలీ & రషీద్ గార్లకి చెందిన సర్వే నెం. 209 కి చెందిన భూమి, **తూర్పు :** హెచ్. పెంటయ్య & చంద్రయ్య గార్లకి చెందిన ప్లై ఓవర్ భూమి, **పడమర :** షబ్బీర్ ఆలి & ఇతరులకు చెందిన సర్వే నెం. 209కి చెందిన భూమి, మొత్తం 6776.00 చ॥గ॥ల భూమి అందలి రోడ్డు వెడల్పు కొరకు కొంత వదలగా మిగిలిన 4779.50 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఖాళీ స్థలము మాత్రమే.

తేది : 16-08-2024 **సం/- అధీకృత అధికారి**
ప్రదేశం : విజయవాడ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

ZEN TECHNOLOGIES LIMITED
being there...
Regd. Off.: B-42, Industrial Estate, Sanathnagar, Hyderabad-500018, Telangana, INDIA
Phone: +91 40 23814894, Fax: +91 40 23813694 | Email id: cosec@zentechnologies.com
Website: www.zentechnologies.com | CIN: L72200TG1993PLC015939

31వ వార్షిక సర్వసభ్య సమావేశం (ఏజిఎం), రికార్డు తేది మరియు ఇ-ఓటింగ్ & ఇతర సమాచారపు ప్రకటన

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా కంపెనీల చట్టం, 2013లోని వర్తించు నియమాలు మరియు దానిలో పేర్కొన్న రూల్స్, సెక్యూరిటీస్ అండ్ ఎక్చేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా (లిస్టింగ్ అబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్) రెగ్యులేషన్స్, 2015 (ది లిస్టింగ్ రెగ్యులేషన్స్), కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ (ఎంసిఏ సర్క్యులర్లు) మరియు సెక్యూరిటీస్ అండ్ ఎక్చేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా (సెబీ సర్క్యులర్లు) జారీచేయబడిన సర్క్యులర్లను అనుసరించి వీడియో కాన్ఫరెన్సింగ్ (విసీ) /ఇతర ఆడియో విజువల్ మీన్స్ (ఓఏవిఎం) ద్వారా వారి ఏజిఎంలు నిర్వహించుటకు కంపెనీలకు అనుమతి ఉంది. పై పేర్కొన్న సర్క్యులర్లను అనుసరించి వీసీ ద్వారా కంపెనీ యొక్క 31వ ఏజిఎం శనివారం, 14 సెప్టెంబర్, 2024న ఉ.11.00గం.లకు (ఎట్టికి) నిర్వహించుటకు షెడ్యూల్ చేయబడినది.

సంబంధిత సర్క్యులర్లను అనుసరించి, ఆరిక సంవత్సరం 2023-24 కొరకు వార్షిక రిపోర్టుతోసహా ఇ-ఏజిఎం నోటీసు మరియు ఎక్స్‌ప్లేనటరీ స్టేట్‌మెంట్‌ను సభ్యులకు ఇమెయిల్ చేయబడినది మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్: https://www. zentechnologies.com/annual-reports నందు, స్టాక్ ఎక్చేంజీల వెబ్‌సైట్ అనగాబిఎస్ఇ లిమిటెడ్ మరియు నేషనల్ స్టాక్ ఎక్చేంజ్ ఆఫ్ ఇండియా వెబ్‌సైట్స్ నందు కూడా లభించును.

కంపెనీల చట్టం, 2013లోని వర్తించు నియమాలు మరియు దానిలోని రూల్స్‌తో చదవల మరియు లిస్టింగ్ రెగ్యులేషన్స్‌ను అనుసరించి, ఏజిఎంకు ముందు రిమోట్ ఇ-ఓటింగ్ వసతి అదే విధాంగా ఏజిఎం సమయంలో రిఓటింగ్ వసతిని కంపెనీ కల్పిస్తున్నది. కెఫిన్ టెక్నాలొజీస్ లిమిటెడ్ (కెఫిన్‌టెక్)నే కల్పించబడిన రిమోట్ ఇ-ఓటింగ్ ప్లాట్‌ఫామ్ ద్వారా సభ్యులు వారి ఓటును వేయవచ్చును మరియు ఏజిఎం సమయంలో ఇఓటింగ్ మరియు ఏజిఎంలో పాల్గొనుటకు రిమోట్ ఇ-ఓటింగ్ సూచనాలు వార్షిక రిపోర్టులో భాగంగా ఏజిఎం నోటీసులో ఇవ్వబడినవి.

ఈవెంట్ల క్యాలెండర్ వివరాలు దిగువ విధంగా కలవు:

1	వీసీ ద్వారా ఏజిఎంలో పాల్గొనుటకు మరియు సభ్యులచే ఓటింగ్ కొరకు కటాఫ్ తేది. (కటాఫ్ తేది నాటికి సభ్యుల రికార్డుల ఆధారంగా ఏజిఎం సమయంలో ఇఓటింగ్ వసతి మరియు రిమోట్ ఇ-ఓటింగ్ పాల్గొనుటకు అర్హతగా ఉంటుంది.	శుక్రవారం, 6 సెప్టెంబర్, 2024
2	డివిడెండ్ కొరకు రికార్డు తేది (ఒకవేళ సభ్యులు ఆమోదిస్తే)	శుక్రవారం, 6 సెప్టెంబర్, 2024
3	పుస్తక ముగింపు తేదీలు	07 సెప్టెంబర్, 2024 నుండి 14 సెప్టెంబర్, 2024 వరకు (రెండురోజులతోసహా)
4	రిమోట్ ఇ-ఓటింగ్ వ్యవధి ప్రారంభం	సోమవారం, 09 సెప్టెంబర్, 2024 ఉ.9.00గం.లకు (ఐఎస్టీకి)
5	రిమోట్ ఇ-ఓటింగ్ వ్యవధి ముగింపు	శుక్రవారం, 13 సెప్టెంబర్, 2024 సా.5.00గం.లకు (ఐఎస్టీకి)
6	ఏజిఎం సమయంలో ఇ-ఓటింగ్ ప్రారంభ తేది & సమయం	శనివారం, 14 సెప్టెంబర్, 2024 ఉ.10.45గం.లకు (ఐఎస్టీకి). ఇ-ఓటింగ్ కొరకు ముగింపు తేది ఏజిఎంలో ప్రకటించబడును.
7	ఏజిఎం రోజు, తేది మరియు సమయం	శనివారం, 14 సెప్టెంబర్, 2024 ఉ.11.00గం.లకు (ఐఎస్టీకి)
8	ఇ-ఓటింగ్ ప్లాట్‌ఫామ్ కొరకు సర్వీస్ ప్రొవైడర్ & వీసీ ద్వారా ఏజిఎం	కెఫిన్ టెక్నాలొజీస్ లిమిటెడ్ (కెఫిన్‌టెక్)
9	ఇ-ఓటింగ్ కొరకు సర్వీస్ ప్రొవైడర్ (కెఫిన్‌టెక్) వెబ్‌సైట్	https://evoting.kfintech.com/
10	ఇ-ఓటింగ్ వసతికి సంబంధించి సాధకబాధకలను పరిష్కరించుటకు బాధ్యులైన వ్యక్తి పేరు, హోదా, ఇమెయిల్ ఐడి మరియు ఫోన్ నెం.	అభ్యర్థనను పంపించుటచే కెఫిన్ హెల్ప్‌డెస్క్‌ను సంప్రదించండి శ్రీ.ఎం.రాఘవేంద్ర ప్రసాద్, కంపెనీ సెక్రటరీ మరియు కంప్లియన్స్ ఆఫీసర్, Zen Technologies Limited Tel: 040-23813694; e-mail : cosec@zentechnologies.com

కంపెనీ/ ఆర్టీఏ లేదా డిపాజిటరీ పార్టిసిపెంట్స్‌త